క్లుప్తంగా

విఘ్నేశ్వరుడికి వీడ్కోలు



మామునూరు : ఖిలావరంగల్ మండలం ఆల్లీపురం గ్రామంలో వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి మంగళవారం భక్తులు వీడ్కోలు పలికారు. ఊరేగింపుతో వినాయకుడిని తరలించి చెరువులో నిమజ్జనం చేశారు. ఆల్లీపురం యూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయకుల నిమజ్జనం

వరంగల్ అర్బన్ : వరంగల్ చిన్నవడ్డెపల్లి చెరువు, బంధం చెరువులో మధ్యాహ్నం వరకు మండపాల నిర్వాహకులు నిమజ్జనం చేశారు. నగర వ్యాప్తంగా సుమారు 6వేలకు పైగా వినాయకులను నిమజ్జనం చేసినట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.

గణపతి లడ్డూలకు వేలం



నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ 54వ డివిజన్ శ్రీనగర్ కాలనీ ఓం శ్రీ విఘ్నేశ్వర గజానన మండలి లడ్డూ వేలంలో హనుమకొండ జిల్లా రికార్డు ధర రూ.4,36,116 పలికింది. కాలనీకి చెందిన వంగాల నాగార్జున రెడ్డి లడ్డూను వేలంలో సొంతం చేసుకున్నారు.

8వ డివిజన్‌లో :

8వ డివిజన్ కుమార్‌పల్లిలో సుభాష్ యూత్ గజానన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో గణపతి లడ్డూను రూ.80,001లకు కార్పొరేటర్ బైరి లక్ష్మీకుమారి సాంబయ్య దంపతులు కైవసం చేసుకున్నారు.

అన్నదానం

న్యూశాయంపేట : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ 36వ డివిజన్ చింతల్ జ్యోతిబసు నగర్‌లో పంచతంత్ర యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. రమేశ్, నరేశ్, వీరయ్య, లక్ష్మయ్య, వినయ్, శ్రవణ్, నాగరాజు, నగేశ్, శివతేజ, దినేశ్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ సాగునీటి విడుదల



హసన్‌పర్తి : ఎస్సారెస్పీ నుంచి పంటల సాగుకు నీటిని అధికారులు మంగళవారం విడుదల చేశారు. ప్రస్తుతం 3వేల క్యూసెక్కుల నీరు విడుదలైనట్లు నీటిపారుదలశాఖ అధికారులు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండతో పాటు ఖమ్మం జిల్లాల్లోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించనున్నట్లు అధికారులు చెప్పారు. ఏడు రోజులు పాటు వారం బందీ పద్ధతిని (పంపింగ్/నిలిపివేత) విడుదల చేయనున్నారు.

మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి



ఖిలా వరంగల్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఈమేరకు మంగళవారం వరంగల్ 39వ డివిజన్ ఏకశిలనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కర్నె రవీందర్, తాబేటి వెంకట్‌గౌడ్, టేకుమట్ల రేణుక, మెంతుల యాదగిరి, మడిపల్లి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలస కూలీల దైవభక్తి

- ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు
- రెండ్రోజుల పాటు పూజా కార్యక్రమాలు



పూజలు నిర్వహిస్తున్న వలస కూలీలు

హసన్‌పర్తి : మండలంలోని ఎర్రగట్టు క్రాస్‌లోని ఓ ప్రాంతంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండురోజులపాటు ఈ వేడుకలు నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన కూలీల ఆధ్వర్యంలో ఈవేడుకలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా తాము ఉన్న ప్రాంతంలోనే విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండో రోజు భారీ ప్రదర్శనగా వెళ్లి విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని స్థానిక చెరువులో నిమజ్జనం చేయనున్నారు. ఈసందర్భంగా మధ్యప్రదేశ్‌కు చెందిన మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ రాష్ట్రంలో విశ్వకర్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, అందులో భాగంగా ఇక్కడ కూడా వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూలీలు అభినవ్ పాండే,రాజు,సంతోష్, రాత్రే,సంజయ్,ప్రదీప్,రాహుల్, భోజరాజు,చింతామన్ తదితరులు పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే



హసన్‌పర్తి: జాతీయ జెండాను ఎగురవేస్తున్న శివకుమార్



నయీంనగర్: 'కుడా' కార్యాలయంలో..



ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం నగర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు ఎగురవేసి వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మామునూరు: పీటీసీ పరేడ్ గ్రౌండ్‌లో..



వరంగల్: మార్కెట్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు



వరంగల్ క్రైం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీపీ



బల్దియా కార్యాలయంలో నగర మేయర్ సుధారాణి



కేయూ క్యాంపస్: కేయూలో రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి



మామునూరు: టీఎస్ఎస్పీలో..



కాశిబుగ్గ : ఓ సిటీలో డీవైఎస్ఓ సత్యవాణి



వరంగల్ మార్కెట్‌లో జెండా ఎగుర వేస్తున్న ఆర్‌జేడీఎం



మడికొండ: రాంపూర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కాశిబుగ్గ: శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



కాజీపేట రూరల్: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కాజీపేట అర్బన్ : కడిపికొండలో..

చేతి వృత్తిదారుల ఆరాధ్యదైవం విశ్వకర్మ



వరంగల్ విశ్వకర్మ వీధిలో యజ్ఞంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



కాజీపేట అర్బన్: బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



కాజీపేట: హోమంలో పాల్గొన్న రవీందర్ యాదవ్

కాజీపేట అర్బన్ : చేతి వృత్తిని ప్రారంభించే ప్రతి కార్మికుడు ముందుగా తమ ఆరాధ్యదైవం విశ్వకర్మను పూజిస్తారని జిల్లా బీసీ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ అధికారి ఎస్.లక్ష్మణ్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను లక్ష్మణ్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచం, భూమి, ఆకాశం, నీరు, అగ్ని, వాయువు పుట్టక ముందే విరాట్ విశ్వకర్మ స్వయంభు రూపమై సంకల్ప ప్రభావము చేత అవతరించారని అన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ నాయకులు అల్లోజు కృష్ణమూర్తి, శృంగారపు వెంకటేశ్వర్లు, సిద్దోజు వీరాచారి, రుద్రోజు మనీంద్రనాథ్, భాస్కరాచారి, పాడిశెట్టి విష్ణువర్ధన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విరాట్‌విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న మంత్రి

వరంగల్ చౌరస్తా : వరంగల్ 28వ డివిజన్ విశ్వకర్మ వీధిలో మంగళవారం జరిగిన విరాట్‌విశ్వకర్మ యజ్ఞంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. కిడ్నీ బాధితురాలికి రూ.30వేల ఆర్థిక సాయం అందజేశారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

కాజీపేట : మండలంలోని సోమిడి శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం విశ్వకర్మ జయంతిని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ప్రారంభించారు. విశ్వకర్మ పరపతి సంఘం సభ్యులు విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని యజ్ఞాన్ని నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు మహా అన్నదానం చేశారు.

విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞం

మడికొండ : విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞంను మడికొండలో శ్రీ జగత్ మహామునీశ్వర విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం జెండా ఆవిష్కరణ అనంతరం మహాయజ్ఞం చేపట్టారు. విశ్వకర్మ యజ్ఞము, పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ 54వ డివిజన్ పోచమ్మకుంట విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం వేడుకలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ కమిటీ సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.

వీరుల స్ఫూర్తితో సమాజ స్థాపనకు పోరాడాలి



దేశాయిపేట: కొత్తవాడలో ..



ఖిలావరంగల్: జెండా ఎగురవేస్తున్న షేక్ బాషామియా

- సీపీఐ రాష్ట్ర నాయకుడు టి.వెంకట్రాములు

దేశాయిపేట : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు పోరాడాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 76 ఏళ్ల స్వయం పాలనలో సామాన్యుల బతుకులు దుర్భరంగానే ఉన్నాయన్నారు. ఆర్థిక అంతరాలు అంతులేకుండా పెరుగుతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటాయన్నారు. కార్యక్రమంలో కానుగంటి మోహన్‌రావు, ఆడెపుదేవేందర్, రమేశ్, బాసబత్తిని శంకరయ్య, మాదాసి కరుణాకర్, లకుం హరీష్, హఫీజ్, బైరిపాక స్వామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విలీనదినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

న్యూశాయంపేట : సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి భిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులు నేదునూరి జ్యోతి, ఆదిరి శ్రీనివాస్, తోట భిక్షపతి, రవి, స్టాలిన్, వెంకటరమణ, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెట్టిచాకిరి విముక్తికి సాయుధ పోరాటం

ఖిలా వరంగల్ : భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం సాగిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషామియా అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఆయన ఎర్ర జెండాతోపాటు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రమేశ్, రవీందర్, లక్ష్మణ్, శరత్, యాకూబ్, కృష్ణ, జాన్‌పాల్, ఖాసీం, రాజు, కరుణాకర్, కిరణ్, ప్రశాంత్, శంషొద్దీన్, శ్రీను, రమేష్, వేల్పుల బాబు, బిరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ అర్బన్ : ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నగరంలోని బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ యుగంధర్ తెలిపారు. విద్యార్థులకు కరాటే టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్స్ ప్రసన్నకుమార్, వెంకటేష్ సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు.

విద్యార్థికి అభినందనలు

హసన్‌పర్తి : ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని రీజినల్ సైన్స్‌సెంటర్‌లో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఎల్లాపురంలోని ఆర్బిట్ పాఠశాల విద్యార్థి సీ.హెచ్.శ్రేయాన్‌రెడ్డి ప్రతిభ కనబరిచి ప్రోత్సాహక బహుమతి అందుకున్నాడు. ఈమేరకు మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రేయాన్‌రెడ్డిని కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, అభినందించారు.

నియామకం



దామోదర్

హన్మకొండ : ఆల్ ఇండియా కన్జ్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, కన్జ్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జాతీయ సీనియర్ సెక్రటరీగా పల్లెపాడు దామోదర్ నియమితులయ్యారు.

ఎన్‌కౌంటర్లను వెంటనే నిలిపివేయాలి

ఖిలా వరంగల్ : రాష్ట్రంలో కొనసాగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే ప్రభుత్వం నిలిపివేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి నేత

సంక్షిప్త సమాచారం

బండి కోటేశ్వర్‌రావు అన్నారు. ఈమేరకు మంగళవారం వరంగల్ గవిచర్ల క్రాస్ రోడ్డులో ఎన్డీ నాయకులు రాచర్ల బాలరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హరిబాబు, రంజిత్, సాంబయ్య, కృష్ణ, శరత్, మహేష్ యాకయ్య పాల్గొన్నారు.

కేయూలో నిరాహార దీక్ష

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ఇంటర్వ్యూలకు గతంలో హాజరు కాలేకపోయిన వారికి ఇప్పుడు ఇంటర్వ్యూ నిర్వహించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం నరేష్ రిజిస్ట్రార్ చాంబర్‌లో నిరాహార దీక్ష చేశారు.

పలువురికి జరిమానాలు

రామన్నపేట : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడిన పలువురికి రూ.4,500 జరిమానా విధిస్తూ వరంగల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గు ర్రపు వీరస్వామి మంగళవారం తీర్పు వెల్ల డి ంచినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. అలాగే డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 22 మందికి రూ.38,600 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

వృద్ధుల డే కేర్ సెంటర్ సందర్శన

హసన్‌పర్తి : కరీంనగర్‌లోని వృద్ధుల డే కేర్ సెంటర్‌ను మంగళవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సందర్శించారు. డే కేర్ సెంటర్‌లోని వసతులను నిర్వాహకులు మోహన్ రెడ్డి, జనార్దన్ రావును అడిగి తెలుసుకున్నారు.

కాజీపేట జంక్షన్‌లో స్వచ్ఛతాహీ సేవ

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్‌లో మంగళవారం స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రిక్ లోకోషెడ్‌లో డీఈఈ అజయ్ మిశ్రా, ఏఈఈ ఫణికుమార్, ఎస్ఎస్ఈలు మథర్, వీరన్న, అన్సారీ, శ్రీనివాస్, బాపిరెడ్డి, సూపర్‌వైజర్లు, రైల్వే ఎంప్లాయీస్ సంఘ్, మజ్దూర్ యూనియన్, ఎస్సీ,ఎస్టీ నాయకులు, కార్మికులంతా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈఎల్ఎస్ కాలనీ, రైల్వే కాలనీలలో చెట్లను, చెత్తను తొలగించి శుభ్రం చేశారు.

పాలాభిషేకం

హసన్‌పర్తి : రాష్ట్ర సచివాలయం ఎదుట ఏర్పాటు చేయాల్సిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి ఆ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.ఈమేరకు చింతగట్టు, సీతంపేట, జయగిరి గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కాజీపేట : స్వయంభు శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో 16 రోజులుగా సాగుతున్న గణపతి బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం ముగిశాయి.108 కిలోల బియ్యంతో వండిన అన్నంతో శ్వేతార్కుడికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ, గురుస్వాముల నేతృత్వంలో ఇరుముడిధారణ కార్యక్రమాలు సాగాయి. భక్తులు, కుటుంబసభ్యులు వెంటరాగా పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు.

విలీనం కాదు..విద్రోహమే

- పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన



కేయూలో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు, కార్యకర్తలు

కేయూ క్యాంపస్ : సెప్టెంబర్ 17 విలీనం కాదు..విమోచనం కాదు.. ఇది ముమ్మాటికి విద్రోహ దినమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కేయూ గేట్ వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17ను కొందరు విలీనం అని మరికొందరు విమోచనం అని చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇది ముమ్మాటికీ విద్రోహ దినమేనన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. వీసీలను నియమించకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. నాయకులు రాచకొండ రంజిత్, మర్రి మహేష్,అర్జున్, జీవన్, రాజ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌యూ ఆధ్వర్యంలో నివాళి



కేయూ క్యాంపస్ : సాయుధ పోరాటంలో అమరులైన వారి ఆశయాల సాధనకు పోరాడాలని డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్‌యూ) రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ కోరారు. మంగళవారం కేయూ మొదటి గేట్ వద్ద అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

ఆచారి జీవితం ఆదర్శనీయం




ఖిలా వరంగల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆర్య సమాజ కార్యకర్త బోలుగొడ్డు ఆచారి జీవితం ఆదర్శనీయమని ప్రొఫెసర్ మంద శ్రీనివాస్ అన్నారు. విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం తూర్పుకోటపై బొలుగొడ్డు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, అరుణ్, అమృత్ వర్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించాలి

కాశిబుగ్గ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం కాశిబుగ్గ జంక్షన్, వెంకట్రామ జంక్షన్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. త్యాగధనుల పోరాటాలు, అప్పటి హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలనపై జరిపిన సైనిక చర్య వల్ల నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. మేరుగు ప్రకాశ్, సిద్దోజు శ్రీనివాస్, నాగవెల్లి సునీల్, మార్టిన్ లూథర్, బొద్దు రాకేశ్, కోట సతీష్, గుర్రం సత్యనారయణ, రాఘువాచారి, గడల కుమార్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



వరంగల్ చౌరస్తా : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం వరంగల్ 28వ డివిజన్ పిన్నావారీ వీధిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గందె కల్పన, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు రామిని సుమన్, నాయకులు భాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, బైరి శ్యామ్ సుందర్,గోవింద్ సింగ్,అపురూప సాయి, కొత్తపల్లి రాజేష్,నోముల రతన్,రాజేష్, రమేష్, రాము పాల్గొన్నారు.

కాజీపేటలో..

కాజీపేట : సోమిడిలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు భగవాన్‌దాస్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, కాయిత రాజ్‌కుమార్ యాదవ్, కళ్యాణ్, మేకల శ్రావణ్ కుమార్, సుంచు ప్రశాంత్, జి.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో..

మడికొండ : మడికొండ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను 46, 64వ డివిజన్ అధ్యక్షులు పిట్టల రమేష్, దువ్వ నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు, నాయకులు అరణ్యరెడ్డి, 47వ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, 63వ డివిజన్ అధ్యక్షుడు కళ్యాణ్, బొల్లికొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- మంత్రి పొంగులేటికి వినతి



హన్మకొండ అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.8 వేల కోట్ల వరకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ కాలేజీ హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని, వారికి వెంటనే పక్క భవనాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్ సాయి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు